ప్రజాశక్తి
శుక్రవారం 24 అక్టోబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



కార్తీక మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు : కార్తీక మాసోత్సవాన్ని ఘనంగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష అధికారులకు సూచించారు.గురువారం మూలాపేటలోనిమూలస్థానేశ్వర ఆలయంలో కార్తీక మాసోత్సవ ఏర్పాట్లుపై సంబంధిత శాఖల అధికారులతో ఆర్‌డిఒ సమీక్ష నిర్వహించారు. శాఖలవారీగా చేపట్టవట్టలసిన ఏర్పాట్లపైట్ల చర్చించారు. 5న కార్తీకర్తీ పౌర్ణమిర్ణ వంటి ప్రత్యేక పర్వదినాల్లో భక్తుల రద్దీకిద్దీ అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుంత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా దేవాదా యశాఖ అధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, ఈవో అర్వ భూమి వెంకట శ్రీనివాసులురెడ్డి,ఆలయ ప్ర ధానార్చకులు వందవాశి శివకుమార్ ఉన్నారు.

సమీక్షిస్తున్న ఆర్‌డిఒ

ఇంటింటికి పైప్‌లైన్ "గ్యాస్"..!

- 8.50 లక్షల కనెక్షన్లు లక్ష్యం
- పెరుగుతోన్న సిఎన్‌జి వినియోగం
- 15 స్టేషన్ల నిర్మాణం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

గ్యాస్ వినియోగం కొత్త పుంతలు తొక్కుతోంది. ఢిల్లీ, ముంబయ్ ,చెన్నయ్ ప్రాంతాల్లో విస్తరిస్తోన్న ఎజిఅండి గ్యాస్ సరఫరా ఇప్పుడు నెల్లూరులోనూ స్పీడ్ పెంచనుంది. గ్యాస్ సిలెండర్ ద్వార ఇంటింటికి గ్యాస్ సరఫరా జరిగేది. 2019లో తొలిసారిగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఓజిలిలో ఎసిఅండ్‌పి కంపెనీ ప్రారంభించింది. గూడూరు, నాయుడుపేట పట్టణాల్లో ఈ విధానం కొనసాగుతోంది. భూగర్భంలో గ్యాస్ పైప్ లైన్ నిర్మాణం చేసి, ఇంటింటికి పైప్‌లైన్ ద్వార గ్యాస్ కనెక్షన్ ఇవ్వనున్నారు. ప్రతి ఇంటికీ మీటర్ బిగించి ఎంత వినియోగిస్తే అంత బిల్లులు వసూళ్ల చేస్తారు. గూడూరు పట్టణంలో ఇప్పటికే పది వేల గ్యాస్ కనెక్షన్ ఇచ్చినట్లు ఎజి అండ్‌పి రీజినల్ మేనేజర్ డివి అనిల్‌కుమార్ తెలిపారు. దుబాయ్, సింగపూర్ నుంచి లిక్విడ్ గ్యాస్ తీసుకొచ్చి,. నెల్లూరు నగరంలోని చెముడుగుంట, వెంకటాచలం, ఓజిలి

నూతన గ్యాస్ వినియోగానికి నెల్లూరు జిల్లా సిద్ధ మవుతోంది. సిఎన్‌సి, పిఎన్‌జి, కమర్షియల్, పరిశ్రమల్లో గ్యాస్ వినియోగం కోసం ఎజిఅండ్‌పి, తింక్ సంస్థలు ముందుకొస్తున్నాయి... 2019లో ఉమ్మడి నెల్లూరు జిల్లా ఓజిలో ఏర్పాటు చేసిన ఎజిఅండ్‌పి కంపెనీ ఇప్పుడు నెల్లూరు జిల్లా వ్యాపితంగా పైప్‌లైన్ ద్వారా గృహవినియోగ గ్యాస్, వాహనాలకు ఉపయోగించే సిఎన్‌జి స్పీడ్ చేసింది. నెల్లూరు నగరంలోని గాంధీనగర్ ప్రాంతంలో పైప్‌లైన్ ద్వార గ్యాస్ కనెక్షన్‌కు శ్రీకారం చుట్టింది. నెల్లూరులో 15 ఫిల్లింగ్ గ్యాస్ స్టేషన్ నిర్మాణం చేయనుంది. ఇదే జరిగితే గృహ వినియోగం, వాహనాలు, కమర్షియల్, పరిశ్రమల్లో ఎజిఅండ్‌పి నూతన ఒరవడి సృష్టించనుంది.

స్టేషన్ నుంచి సిలెండర్, పైప్‌లైన్ ద్వార జిల్లాంతటా సరఫరా చేయనున్నారు. కొండపల్లి – నెల్లూరు, కొండపల్లి – చెన్నయ్ మధ్య ఓ పైప్ లైన్ నిర్మాణానికి అనుమతులు వచ్చినట్లు సమాచారం. ఈ గ్యాస్‌ను నాలుగు విభాగాలుగా చూస్తున్నారు. సిఎన్‌జి, పిఎన్‌సి, కమర్షియల్, పరిశ్రమలకు అందజేయనున్నారు. ఇది పూర్తయితే గృహ వినియోగదారులు, వాహన వినియోగదారులు, పరిశ్రమలకు ఉపయోగం కలగనుంది.

పైప్‌లైన్ ద్వార ఇంటికి గ్యాస్...!

ఇప్పటి వరకు గృహ వినియోగదారులు గ్యాస్ సిలిండర్స్ ద్వార ఇంటింటికి సరఫరా జరుగుతోంది. ఎజిఅండ్‌పి కంపెనీ 2019 నుంచి ఇంటింటికి పైప్‌లైన్ ద్వార గ్యాస్ పరఫరా చేసే విధానానికి శ్రీకారం చుట్టింది. నాయుడుపేట, గూడూరు ప్రాంతాల్లోని ఈ విధానాన్ని ప్రస్తుతం నెల్లూరు నగరానికి తీసుకొచ్చారు. నగరంలో 1.50 లక్షల కనెక్షన్ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్న ఆ కంపెనీ ప్రస్తుతం నగరంలోని గాంధీనగర్ ప్రాంతంలో కనెక్షన్ ఇవ్వడం ప్రారంభించింది. జిల్లాలోని 8.50 లక్షల మందికి గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి ప్రాంతానికీ, ప్రతి వీధికీ గ్యాస్ పైప్‌లైన్ వేస్తారు. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్‌లాగే గ్యాస్ కనెక్షన్ అందిస్తారు. ఎవరికి ఎంత అవసరం ఉంటే అంత వినియోగించుకొని బిల్లు పే చేస్తారు. ఈ విధానం ద్వార గ్యాస్ ఇబ్బందులకు చెక్‌పెట్టనున్నారు. ఆ పథకం ఇప్పుడిప్పుడే ఊపందుకుంటుంది..

పెరుగుతోన్న "సిఎన్‌జి" వినియోగం..!

పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో సిఎన్‌జి గ్యాస్ వాహనాల వినియోగం పెరుగుతోంది. రూ.110 పెట్రోల్ స్థానంలోనే రూ.87లకే గ్యాస్ అందుబాటులోకి వస్తుంది. ఇప్పటికే సిఎన్‌జి ఆటోలు వినియోగం పెరుగుతోంది. కార్లు, ఆటోలు, ఇతర వాహనాలకు సిఎన్‌జి కి మారుతున్నాయి. ప్రస్తుతం నెల్లూరులో ఆరు సిఎన్‌జి స్టేషన్లు ఉండగా , మరో మూడు స్టేషన్లు నిర్మాణం దశలో ఉన్నాయి. మరి కొద్ది రోజుల్లో 15 స్టేషన్లు నిర్మాణం చేయనున్నారు. ఈ విధానం ద్వార కాలుష్యం తగ్గుతుందని చెబుతున్నారు. రానున్న రోజుల్లో గ్యాస్ వినియోగ వాహనాలు మార్కెట్‌లోకి రానుండడంతో గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్లు పెరుగుతున్నాయి. భవిష్యత్తులో గ్యాస్ వాహనాలు అందుబాటులోకి రానున్నాయి.

సిఎన్‌జి గ్యాస్ స్టేషన్

'రాళ్లపాడు'కు జలకళ..!

- నిండుకుండలా ప్రాజెక్టు
- ఎంఎల్‌ఎ 'ఇంటూరి' పరిశీలన
- సాగుకు సమాయత్తం కావాలని సూచన

రాళ్లపాడు ప్రాజెక్టులో నీటిని పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - లింగసముద్రం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 16 నెలల కాలంలో రాళ్లపాడు రిజర్వాయర్ జలకళ సంతరించుకుంది. దీనిపై ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం రాళ్లపాడు ప్రాజెక్టును ఆయన రైతులతో కలిసి సందర్శించారు. నీటి లభ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నీటిపారుదల శాఖ నిర్వీర్యమైపోయిందన్నారు. నిధులు లేక సాగునీరు దూరమైన రైతులకు ఇప్పుడు కూటమి ప్రభుత్వంములో కాలువల మరమ్మతులు,రోడ్ల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేశారని చెప్పారు.రాళ్లపాడు రిజర్వాయర్‌కు 1.5 టీఎంసీ నీరు కేటాయింపులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తాను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ విజ్ఞప్తి చేసిన తరువాత వెంటనే స్పందించి, పనులు పూర్తి చేసేలా కాంట్రాక్టర్ ను ఆదేశించారని తెలిపారు. .ఈ సంవత్సరం చివరి ఆయకట్టుకు కూడా నీరందిస్తామని హామీ ఇచ్చారు. జీరవారిపాలెం వద్ద తలెత్తిన సమస్యను తన సొంత నిధులతో కల్వర్టు నిర్మించి పరిష్కరించినట్లు తెలిపారు.వరి సీజన్‌కు రైతులు వెంటనే నార్లు పోసుకోవాలని,రాళ్లపాడు ఆయకట్టు కింద ఉన్న రైతులు సాగు కార్యక్రమాలు ప్రారంభించవచ్చని సూచించారు.రాళ్లపాడు రిజర్వాయర్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు గ్రామాల్లో రైతులను ప్రోత్సహించి వరి నార్లు వేయించడంలో భాగస్వామ్యం కావాలని కోరారు.వర్షాల కారణంగా ప్రాజెక్టు దిగువ ప్రాంతంలోని గ్రామాల వారు ఎప్పటికప్పుడు ప్రాజెక్ట్ లో కి వస్తున్న నీటి వివరాలు తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని ఎవరు మన్నేరు పరివాహక ప్రాంతాలకు వెళ్ళరాదని, వాగులను బ్రిడ్జిలను దాటే ప్రయత్నాలు చేయవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు డిఇ వెంకటేశ్వర్లు,తహసిల్దార్ కోటేశ్వరరావు, ఎంపీడీవో కట్ట శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, రాళ్లపాడు ప్రాజెక్ట్ ఆయకట్టు సంఘం అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు,టిడిపి నాయకులు అడపా రంగయ్య, రాజారపు మాలకొండయ్య, గాలంకి ప్రసాద్,జంపాల శివ ప్రసాద్, గొర్రెపాటి సాంబయ్య,ఉన్నం వీరాస్వామి,ఎస్ కే రఫీ,కూటమి పాల్గొన్నారు.

16.5 అడుగులకు చేరిన రాళ్లపాడు నీటిమట్టం

రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం గురువారం సాయంత్రానికి 16. 5 అడుగులకు చేరింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి నీటి ప్రవాహం ఉండడంతో ప్రాజెక్ట్ నీటిమట్టం కామేపి పెరుగుతుంది. తుఫాను ప్రభావంతో కషిన భారీ వర్షాలకు ప్రాజెక్ట్ లోనికి నీరు చేరడంతో ఆయకట్టు రైతాంగం వర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు డి ఈ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి ప్రాజెక్టు వద్ద పరిస్థితిని సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్

మెడికల్ కళాశాల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో ఈ నెల 28న చేపట్టనున్న ప్రజా ఉద్యమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం డైకాస్ రోడ్ లోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మరో ఎంఎల్‌సి మేరుగు మురళీధర్, రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆన విజయకుమార్ రెడ్డి పార్టీ స్టేట్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాని పూజిత తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఒక మెడికల్ కళాశాల తీసుకురావాలంటే సుమారు 500 నుంచి 800 కోట్ల రూపాయల ఖర్చు అయ్యే పరిస్థితి ఉందన్నారు. అలాంటిది ఏకంగా జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలను తీసుకరావడం ఓ చరిత్ర అన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

చెరువులకు జలకళ

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరులో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులకు జలకల సంతరించుకుని గురువారం ఉదయానికి చెరువుల్లోకి 75 శాతం సాగునీరు చేరుకుంది. దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.చెరువులు సంపూర్ణంగా నిండటతో పంటలు పండించుకోవడానికి ఈ ఏడాది అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. మరోవైపు కొందరు రైతులు నారమళ్ల పోసేందుకు సమాయ త్తమవుతున్నారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు వాహబ్ పేట ప్రాంతంలో డ్రైను కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన మెట్లు, ర్యాంపులు, ఇతర నిర్మాణాలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు.పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో వాహబ్ పేట ప్రాంతంలో ఉదయం పర్యటించిన కమిషనర్ డ్రైను కాలువల ఆక్రమణలను గుర్తించి జరిమానాలు విధించారు.

చర్చిస్తున్న మాజీ ఎంఎల్‌ఎ దివి శివరాం

'కండలేరు' స్పిల్‌వేలో అభ్యంతరాలు తగదు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కండలేరు స్పిల్‌వేలో అభ్యంతరాలు తగవని, మూడు గేట్లు ఎత్తితే అనేక గ్రామాలు ప్రమాదంలో పడతాయని సర్వేపల్లి ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ఎస్‌ఇ సుబ్రహ్మణ్యేశ్వరరావు, డ్యాం ఈఈ గజేంద్రరెడ్డి, ఎడమ కాలువ ఈఈ అనిల్ కుమార్ రెడ్డి, డీఈ శివారెడ్డి, తహశీల్దార్ శివకృష్ణ తదితరులతో వరద పరిస్థితిపై చర్చించి కండలేరు జలాశయం సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడారు. కండలేరు సమస్యల పరిష్కారం కోసం రూ.95 కోట్లు మంజూరు చేయాలని సిఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. వైసీపీ హయాంలో కమీషన్లు వచ్చే పనులకే ప్రాధాన్యత.ఇచ్చారని, .అత్యవసర పనులను గాలికొదిలేశారని విమర్శించారు. భారీ వర్షాలతో కండలేరు జలాశయం నిండుకుండలా మారిందని, స్పిల్ వే లో మూడు గేట్లు ఉన్నాయని, ..వీటి ద్వారా 50 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసే ఏర్పాటు ఉందన్నారు. 68టిఎంసిల సామర్థ్యం కలిగిన కండలేరులో ఇప్పటికే 60 టిఎంసిల దాటిందన్నారు. పరివాహక ప్రాంతంలో భారీవర్షాలు కొనసాగితే స్పిల్‌వే గేట్లు తెరవక తప్పని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్పిల్ వే దిగువ ప్రాంతంలో 560 మీటర్ల మేర అటవీ భూమి ఉందని కాలువ తవ్వేందుకు అటవీశాఖ అభ్యంతరం చెబుతోందన్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులు కాకుండా వరద నీరు సాఫీగా వెళ్లి కండలేరు వాగులో కలిసేందుకు కొత్తగా రూ.95 కోట్లతో పనులు చేపట్టాల్సి ఉందన్నారు.

నేడు యథావిధిగా పాఠశాలలు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలు శుక్రవారం నుంచి యథావిధిగా పనిచేస్తాయ నికలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలలు కూడా యథాప్రకారం పనిచేస్తాయన్నారు. ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ సూచించారు.

భారీ వర్షాలపై అప్రమత్తం

ప్రజాశక్తి- నెల్లూరు కార్పొరేషన్ :ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపై రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మున్సిపల్ కమిషనర్లను అప్రమత్తం చేశారు. నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం మున్సిపల్ కమిషనర్లు, ఉన్నతాధికారులతో మంత్రి టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు టెలి కాన్ఫరెన్స్ లో పాల్గొని మంత్రికి ఆయా ప్రాంతాల్లోని పరిస్థితిని వివరించారు. వర్షాల నేపథ్యంలో పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి పరిస్థితులు నైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని సూచించారు. ఇంజనీరింగ్ , పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలియజేశారు. వర్షాల కారణంగా తాగునీరు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు :కారుణ్య నియామక ఉత్తర్వులనుకలెక్టర్ హిమాన్షు శుక్ల అందించారు. గురువారం కలెక్టర్ వారి చాంబర్‌లో షేక్ సంషీర్ అనే యువకుడిని సహకార శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ కలెక్టర్ కారుణ్య నియామక ఉత్తర్వులను అందించారు. సంషీర్ తండ్రి చాన్ బాష ఇరిగేషన్ శాఖలో మ్యాన్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తూ మరణించడంతో, కారుణ్య నియామకం ద్వారా సంషీర్ కు ప్రభుత్వ ఉద్యోగాన్ని కలెక్టర్ కేటాయించారు. విధుల పట్ల అంకితభావంతో ఉద్యోగబాధ్యతలను నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.

అద్దె ప్రాతిపదికన ఆర్‌టిసి బస్సులు

ప్రజాశక్తి-కందుకూరు

కార్తీక మాసం సందర్భంగా పంచరామ పుణ్యక్షేత్రాలకు అమరావతి, దాక్షరామం, పాలకొల్లు,సామర్లకోట, భీమవరం ఆర్టీసీ బస్సులను అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేసామని ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి బయల్దేరి పంచరామాలు చూసుకొని తిరిగి సోమవారం రాత్రి బయలుదేరి మంగళవారం ఉదయం కందుకూరుకు బస్సులు చేరుకుంటాయని ఆయన చెప్పారు. సూపర్ లగ్జరీ బస్సు ద్వారా ప్రజలు ఆన్లైన్లో టికెట్టును నమోదు చేసుకొని, ధర రూ2000 లు అని ఆయన పేర్కొన్నారు. అరుణాచలంకు ప్రతి కార్తీక మాసం సందర్భంగా అరుణాచలం, గోల్డెన్ టెంపుల్, కంచి, తిరువత్తిణి, కాణిపాకం ప్రదేశాలను ప్రజలకు సందర్శన జరుగుతుందని చెప్పారు. టికెట్ ధర రూ2,200 మాత్రమే అని టికెట్లను ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చని సూచించారు. కార్తీక మాసంలో ప్రతి సోమవారం శ్రీశైలానికి ఆల్ట్రా డీలక్స్ బస్సును ఏర్పాటు చేసామని చెప్పారు.ఉదయం ఐదు గంటలకు బస్సు బయలుదేరుతుందని ప్రయాణికులకు సూచించారు. శబరిమలై అయ్యప్ప స్వాములకు బస్సులను అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు.

అభివృద్ధి.. సంక్షేమమే ధ్యేయం

- కుల రాజకీయాలు మానుకోవాలి
- డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం
- త్వరలో ప్రకాశం జిల్లాలోకి 'కందుకూరు'
- విలేకర్ల సమావేశంలో ఎంఎల్‌ఎ 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ అభివద్ధి, ప్రజల సంక్షేమం కోసం తాను16 నెలలుగా నిరంతరాయంగా పనిచేస్తున్నానని ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు తెలిపారు. కుల రాజకీయాలు చేయడం.. అభివద్ధిని అడ్డుకోవడం పట్ల నిరాశ వ్యక్తం చేశారు. ప్రతి చిన్న అంశానికి కులాలను ఆపాదించడం సరికాదన్నారు. పట్టణంలో టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తనను ఆశీర్వదించిన 2,40,000 ఓటర్ల మనోభీష్టం మేరకు ప్రజల సంక్షేమం కోసం వ్యాపారాలను పక్కన పెట్టి, నెలలో 25 రోజులు అందుబాటులో ఉంటున్నానని. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సంక్షేమం కోసం నిరంతరాయంగా ఆలోచిస్తున్నానని, సోషల్ మీడియాలో అవాస్తవ ప్రచారాలను మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రాళ్లపాడు ప్రాజెక్టుకు సరిపడా నీరు రాక ఇబ్బంది ఎదురైనప్పటికీ, తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం సాధించబడిందని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పనులను కేవలం 16 నెలల్లో పూర్తిచేశామని ఆయన తెలిపారు.కందుకూరు నియోజకవర్గంలో రైతులు ఎన్నో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న 1800 ఎకరాల గర్భ కండ్రిక భూములను సిఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించామని, కందుకూరు పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించి, 70,000 టన్నుల చెత్తను తొలగించామని తెలిపారు..గుడ్లూరు మండలం దారకానిపాడు ఘటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏర్పాటుచేసిన కమిటీ సంఘటన పూర్వపరాలను పరిశీలించి, బాధిత కుటుంబానికి 10 ఎకరాల భూమి, 20 లక్షల నగదు, గాయపడిన వారికి 3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు భరిస్తూ న్యాయం చేసినట్లు తెలిపారు. అతి త్వరలో కందుకూరు నియోజకవర్గం తిరిగి ప్రకాశం జిల్లాలో కలుస్తుందని ఎంఎల్‌ఎ తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్నారెడ్డి, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య ,బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

చేపల పెంపకం ఆదాయంలో

ప్రాజెక్టు నిర్వహణకు ఖర్చు చేయాలి

ప్రజాశక్తి-కందుకూరు :రాళ్లపాడు ప్రాజెక్ట్‌లో చేపల పెంపకం ద్వారా వచ్చే ఆదాయంలో కొంత ప్రాజెక్ట్ మెయిన్టెనెన్స్ కోసం కేటాయించాలని కావలి ఫిషరీస్ ఇన్స్పెక్టర్ నాయక్‌ని కందుకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి.శివరాం కోరారు.గురువారం ఫిషరీ ఇన్‌స్పెక్టర్ నాయక్‌తో శివరాం సమావేశమ య్యారు.చేపల పెంపకం దారులకు సంవత్సరానికి కోటి ఏభై లక్షలు ఆదాయం వస్తున్నదని దానిలో కనీసం 25 శాతం రాళ్లపాడు ప్రాజెనిర్వహణకు ఇచ్చేలా ఏర్పాటు చేయాలని కోరారు. కందుకూరు నియోజకవర్గ అభివద్ధి మండలి ఉపాధ్యక్షులు పాలేటి. కోటేశ్వరరావు, కన్వీనరులు పొడపాటి. శ్రీనివాసులు, తోకల. వెంకటేశ్వర్లు, ముప్పారాజు. శ్రీహరి పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందిపై ఎంపిడిఒ ఆగ్రహం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం నిర్వహణపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని ఎంపిడిఒ వై శంకర్రావు హెచ్చరించారు. ప్రజాశక్తి దినపత్రిక లో బుధవారం ప్రచురితమైన రహదారి అస్తవ్యస్తం కథనానికి ఆయన స్పందించారు. చుండి అయ్యవారిపల్లె దళిత కాలనీకి వెళ్లేందుకు వీలు లేకుండా రోడ్డుపై నిలిచిపోయిన మురుగునీరును ఎంపిడిఒ బుధవారం పరిశీలించారు. రోడ్డు ఇంత అధ్వాన్నంగా ఉంటే పంచాయతీ సిబ్బంది ఏమి చేస్తున్నారని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆయన గ్రామం నుండి జెసిబి ని తెప్పించి దళిత కాలనీకి వెళ్లే రోడ్డుకిరువైపులా కాలువ మాదిరిగా చేసి మురుగునీరు రోడ్డుపై నిలబడకుండా పక్కకు తరలించారు. రోడ్డు సమీపంలో ఉన్న ఆక్రమణలను కూడా పరిశీలించిన ఎంపీడీఓ వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎంపీడీఓ శంకరరావు కు అయ్యవారిపల్లె దళిత కాలనీ నాయకులు కూడల భాస్కరరావు, గుడిమిట్ల మాల్యాద్రి, గుర్రం పున్నయ్య, తదితరులు ఎంపీడీఓ శంకరరావు, పంచాయతీ సిబ్బందికి కతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు ఉన్నారు.



తైక్వాండో పోటీలకు టెక్నికల్ చైర్మన్‌గా అఖిల్

ప్రజాశక్తి-కందుకూరు : ఈనెల 25, 26 తేదీలలో అనంతపురంలోని (ఛాంపియన్స్ తైక్వాండో అకాడమీ లో) జరగబోవు 42వ జూనియర్ బాల బాలికల రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు టెక్నికల్ చైర్మన్ గా ఉమ్మడి జిల్లాకు చెందిన పి.అఖిల్ ఎంపిక అవడం చాలా సంతోషకరమైన విషయం అని రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్, కార్యదర్శి మాస్టర్ ఎస్‌డి అబ్దుల్ సలాం తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిక అయిన అఖిల్ ను జిల్లా తైక్వాండో అధ్యక్షులు ఉన్నం .వీరాస్వామి,జిల్లా తైక్వాండో సలహా దారులు గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి), కార్యదర్శి అబ్దుల్ సలాం, సీనియర్ కోచ్ సలావుద్దీన్ ,సహచర శిక్షకులు అభినందించారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :పేదల ఆరోగ్యానికి సిఎం నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న 58 మంది లబ్ధిదారులకు 41.22 లక్ష రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎంఎల్‌ఎకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్నారెడ్డి, టిడిపి పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు ఉన్నారు.



పిల్లలకు కరాటే అవసరం

ప్రజాశక్తి-బిట్రగుంట

పిల్లల మానసిక వికాసానికి క్రీడలతోపాటు కరాటే చాలా అవసరమని బోగోలు మండల మైనార్టీ నాయకులు జహీర్ పేర్కొన్నారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో నేషనల్ ఛాంపియన్ టైక్వాండో మాస్టర్ రవి గన్ ఆధ్వర్యంలో టైక్వాండో శిక్షణ పొందిన విద్యార్థులు అక్టోబర్24, 25 తారీకులలో విజయనగరంలో జరిగే 42వ ఎ.పి. స్టేట్ జూనియర్స్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనేందుకు గురువారం హౌరా ఎక్స్‌ప్రెస్‌లో బిట్రగుంట నుండి బయల్దేరారు. ఈ సందర్భంగా మండల మైనార్టీ నాయకులు జహీర్ మాట్లాడుతూ బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సహకారంతో నేషనల్ ఛాంపియన్ రవి గన్ ఆధ్వర్యంలో బిట్రగుంట వాకర్స్ క్రీడా మైదానంలో 8మంది విద్యార్థులకు ప్రతిరోజు టైక్వాండో కరాటే శిక్షణను ఇచ్చారని, రాష్ట్రస్థాయిలో జరిగే టైక్వాండో కరాటే పోటీలలో బిట్రగుంటకు పేరును తీసుకురావాలని విద్యార్థులను అభినందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టైక్వాండో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికల భద్రతపై అవగాహన

ప్రజాశక్తి-సంగం

సంగంలోని బాలికల గురుకుల పాఠశాలలో గురువారం సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్ విద్యార్థినులకు బాలికల భద్రతపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహిళల సంరక్షణ, సైబర్ నేరాలు, బాలికలపై లైంగిక వేధింపులు, బాలికల భద్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమకు తాము రక్షణ కల్పించుకునేలా తయారవ్వాలని సూచించారు. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని.. అత్యవసర సమయాల్లో పోలీసులు వెంటే ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుమతమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూరియా కోసం ఆందోళన చెందొద్దు..

ప్రజాశక్తి-కోవూరు

జిల్లాలో యూరియా విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయాధికారిణి సత్యవాణి అన్నారు. కోవూరు మండలం, పడుగుపాడు రైల్వే స్టేషన్ పరిధిలో ఉన్న గూడ్స్ యార్డ్‌లో గురువారం యూరియా లోడ్లు రైలు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువారం వచ్చిన లోడ్‌లో 2600 మెట్రిక్ టన్నులు యూరియా వచ్చిందని, అందులో నెల్లూరు జిల్లాకు 1580 మెట్రిక్ టన్నులు, తిరుపతి జిల్లాకు 1020 మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించామన్నారు. జిల్లాకు కేటాయించిన 1580 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న డీలర్లు, సహకార సొసైటీలకు, రైతు సేవా కేంద్రాలకు పంపడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కోవూరు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత, నర్సోజీ, మండల వ్యవసాయాధికారిణి రజని, తదితరులు పాల్గొన్నారు.

అనాథలను శరణాలయాలకు తరలించాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ వెలసి ఉన్న ఎఎస్‌పేటలో ఎంతోమంది ఆరోగ్యం సరిగా లేనివారు, అనాథలు, మతిస్థిమితంలేని వారు, రకరకాల మానసిక, శారీరక సమస్యలతో బాధపడుతున్న వారిని అనాథ శరణాలయాల్లో తరలించాలని స్థానికులు కోరుతున్నారు. దర్గా పరిసర ప్రాంతాల్లో కొంతమంది కేర్ టేకర్స్ సంరక్షణలో వదిలి వెళుతూ ఉంటారు కానీ కొంతమంది మాత్రం ఎవరు సంరక్షణ లేకుండా, ఎక్కడి నుండి వచ్చారో తెలియకుండా, విచ్చలవిడిగా మద్యం సేవించి నడిరోడ్డుపైనే వికృత చేష్టలు చేస్తూ, బస్టాండ్ పరిధిలో మహిళలు అర్ధ నగ్నంగా ఉన్న వారిని చూడలేక మొహం చాటేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా మరి కొంతమంది మతిస్థిమితం లేక నగ్నంగా నడి బజార్లో తిరుగుతూ, ఎక్కడపడితే అక్కడ నడిరోడ్డుపై పడిపోయి ఉన్న పరిస్థితులు ఇటీవల చాలా ఎక్కువగా కనిపిస్తున్నాయి. కావున ఈ విషయాలన్నింటినీ సంబంధిత అధికారులు, ఎవరైనా అనాథలను, అక్కున చేర్చుకుని వారి ఆలనా పాలనా చేసేందుకుగాను, అనాథ శరణాలయాలకు తీసుకుని వెళ్లి, వారిని సంరక్షించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

పిల్లల జాగ్రత్తలను చూసుకోవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇంటి ఆవరణంలో ఉన్న ఎలక్ట్రికల్ పరికరాల జోలికి పోకుండా తల్లిదండ్రులు పిల్లలపై జాగ్రత్తలు తీసుకోవాలని బోగోలు మండల విద్యుత్ శాఖ అధికారి జడ రాయ పేర్కొన్నారు. వర్షాల కారణంగా ఉలవపాల ఎస్‌సి కాలనీ మీద నుండి బిట్రగుంట సబ్ స్టేషన్ వచ్చే 33 కెవి విద్యుత్ లైన్‌ను గురువారం మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఎఇ జడరాయ మాట్లాడుతూ వర్షం కారణంగా ఇంట్లో విద్యుత్ స్విచ్‌లను ఆన్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని, తడి చేతులతోటి ముట్టుకోరాదని, ఉరుములు మెరుపులు వస్తున్న సమయంలో టీవీ, ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్లు, గ్రైండర్, మిక్సీ వంటి పరికరాలను వాడకుండా ఉండడం మంచిదని తెలిపారు. వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని, చెట్ల కింద ,బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని తెలిపారు. ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగి కింద పడిపోతే వెంటనే లైన్‌మెన్‌కు గానీ 9490823692 నెంబర్‌కు వెంటనే సమాచారం ఇవ్వాలని, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇల్ల నుండి ఎవరు బయటకు రావద్దని సూచించారు.

ఆధార్ క్యాంపును ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని 12 గ్రామ సచివాలయాలలో 24వ తేదీ నుండి 30వ తేదివరకు జరిగే ఈ స్పెషల్ డ్రైవ్‌ను మండల విద్యార్థిని విద్యార్థులు నూతనంగా ఆధార్‌కార్డు పొందే పిల్లలు ఉపయోగించుకోవాలని ఎంపిడిఒ బి.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పిల్లలకు కొత్తగా అధర్ నమోదు చేయడానికి ఏవేని మార్పులు చేసుకొనుటకు ఈ స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. కావున మండల పరిధిలోని పిల్లలు అందరూ క్రింద తెలిపిన షెడ్యూల్ ప్రకారం ఉదయగిరిలోని ప్రభుత్వ హైస్కూల్‌లో జరిగే ఆధార్ స్పెషల్ క్యాంపులో ఎప్పుడు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఎటువంటి ఇబ్బందులు జరగకుండా మహిళా పోలీసులు కూడా అందుబాటులో ఉంటారన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-సంగం

తన తండ్రి తోటా చిన్న పెంచలయ్య 25వ వర్ధంతి సందర్భంగా ఉదయగిరి ఎంఇఒ తోట శ్రీనివాసులు గురువారం సంగంలోని గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సొంత గ్రామం కావడంతో వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని గిరిజన కాలనీలో సుమారు 100 మంది గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో గిరిజన కాలనీల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

భారీ వర్షాల కారణంగా మండలంలోని ముస్తాపురం, పాతాళపల్లి గోవిందంపల్లి, ఉప్పలపాడు, చిలకలమర్రి గ్రామాలలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతులు ధర్నా నిర్వహించి తమ నిరసనను తెలిపారు. అనంతరం తమ సమస్యలపై తహశీల్దార్ జయవర్ధన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా సుమారు వేయి ఎకరాల పంట నష్టం జరిగిందని, చేతికి వచ్చిన వరి పంట, వేరు శనగపంట పూర్తిగా నీట మునిగాయని ఈ వర్షాల కారణంగా ఎకరాకు 40 వేల రూపాయలు రైతులు నష్టపోయారన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా నష్టపోయిన వారిలో కౌలు రైతులు ఎక్కువ ఉన్నారని నష్టం పరిహారం చెల్లించపోతే మండలంలో ఉండే రైతులతో కలిసి తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులు పరిహారం కోసం రైతులు చేస్తున్న పోరాటానికి సిపిఎం పూర్తి అండగా నిలుస్తుందని మండల కార్యదర్శి అన్వర్ బాషా అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గాడి సుధాకర్, జక్రయ్య, రైతుసంఘం మండల అధ్యక్షుడు నరసింహా రెడ్డి, మండల కార్యదర్శి సత్తార్, వెంకట రాజు, మస్తాన్, మాలకొండయ్య, మద్దులూరు వెంకటేశ్వర్లు, ప్రసాద్, సురేష్, పెంచలయ్య, జయమ్మ, మోహన్, రైతులు పాల్గొన్నారు.

చేనేతతో మాట్లాడుతున్న పముజుల హరి

తుపాన్ ప్రభావంతో చేనేతల ఇబ్బందులు

ప్రజాశక్తి-నెల్లూరు

గత వారం రోజుల నుండి వర్షాలు కురుస్తున్నడంతో చేనేత కార్మికుల మగ్గం గంతల్లోకి నీళ్లు చేరినందువల్ల చేనేత కార్మికులు మగ్గం నేసేందుకు వీలు లేకుండా పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎపి చేనేతల కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పముజుల హరి, ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన చేనేతలను కలిసి తుపాన్‌లో వారు ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ఈ వారం పది రోజుల నుండి కార్మికులు భృతిని కోల్పోయారని, మగ్గం పని లేనందువల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మగ్గం మీద ఉన్న చీర తయారు చీర తయారు చేసే సామగ్రి చెడిపోతే జిఒ నెంబర్ 5 ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఆ తరువాత కార్మికుడు 10 రోజుల నుంచి భృతిని కోల్పోయారు కాబట్టి నష్టపరిహారంగా రూ.15వేలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నామన్నారు. గత సంవత్సరం తుఫాను కారణంగా మంగళగిరిలో మంత్రి నారా లోకేష్ చేనేత కార్మికులకు రూ.25వేలు నష్టపరిహారం కట్టించారన్నారు. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నామని తెలిపారు. అలాగే రాజీవ్ విద్యా మిషన్ పథకాన్ని కూడా అమలు పరచాలని చేనేత వస్త్రములపై ఉన్న జిఎస్‌టిని పూర్తిగా రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. కోనసీమ జిల్లాలోని కపిలేశ్వరపురం మండలంలోని అంగర చేనేత సహకార సొసైటీలో 1600 మంది సభ్యులు ఉండగా ఆ సొసైటీకి మూడు కోట్ల 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి బకాయిలు రావాలని తెలిపారు. ఆ సొసైటీ వాళ్లు ఇటీవలే 14 రోజులు రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదని, దానివల్ల కోనసీమ జిల్లాలోని చేనేత కార్మికులందరూ నష్టపోయారన్నారు. ప్రభుత్వం ఇప్పుడైనా స్పందించి అంగర చేనేత సహకార సంఘ సొసైటీకి మూడు కోట్ల 80 లక్షల రూపాయలు వడ్డీతోపాటు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి డిమాండ్ చేస్తుందన్నారు.

నేటి నుంచి ఆధార్ నమోదు

ప్రజాశక్తి-మర్రిపాడు

మాట్లాడుతున్న ఎంపిడిఒ నాగేశ్వరప్రసాద్

డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల మేరకు మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లోని పాఠశాల విద్యార్థులకు శుక్రవారం నుండి ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేయడానికి ప్రత్యేక ఆధార్ కేంద్రాలు పని చేయనున్నట్లు ఎంపిడిఒ వై వి నాగేశ్వరప్రసాద్ తెలియజేశారు. ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల్లో 5నుండి 15సంవత్సరాలు, 15 సంవత్సరాలు పైబడిన విద్యార్థులకు బయోమెట్రిక్ అప్డేట్ చేయుటకు అక్టోబర్ 24నుండి 30వరకు పాఠశాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. 24న జెడ్‌పిహెచ్‌ఎస్ బ్రాహ్మణపల్లి, మర్రిపాడు, 27న టిఎన్‌పేట, కదిరినాయుడుపల్లి, 29న చిలకపాడు, పొంగూరు, 30న పోలిరెడ్డిపల్లి, నందవరం పాఠశాలల్లో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీచేశారు. సచివాలయం మహిళా పోలీస్ సహాయ సిబ్బందిగా విధులు నిర్వహించాలన్నారు.

పెరిగిన ఆలయ భూముల కౌలు వేలం

కౌలు వేలంగురించి మాట్లాడుతున్న దృశ్యం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం, మోడేగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ నాగేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం దేవస్థానానికి సంబంధించిన కౌలు భూములకు బహిరంగ వేలంపాటను ఆలయ కార్యనిర్వాహణ అధికారి ప్రసాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాజు పర్యవేక్షణలో నిర్వహించారు. మొత్తం ఈ దేవస్థానానికి సంబంధించిన 13 ఎకరాలకు గురువారం నిర్వహించిన బహిరంగ వేలంపాటలో రైతులు ఉత్సాహంగా పాల్గొని కౌలు భూములను కౌవసం చేసుకున్నారు. గతంలో ఈ మొత్తం భూములకు 2,11,300 రూపాయలు కౌలురాగా. ప్రస్తుతం గురువారం నిర్వహించిన బహిరంగ వేలంపాటలో 3,15,000లకు పెరిగింది.

ఆలయ భూముల రాబడి రూ.15 లక్షలు

ప్రజాశక్తి-ముత్తుకూరు : రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ, ధర్మదాయ శాఖ పరిధి బ్రహ్మదేవం గ్రామ ఆరాధ్య దైవం కామాక్షితాయి కైలాస నాధేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన మెట్ట, మాగాణి భూముల కౌలు హక్కులు- బహిరంగ వేలం పాట ప్రక్రియ గురువారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఆలయ వంశపారపర్య అర్చకులు (ప్రధాన పూజారి) కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ సమక్షంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం. మోహన్ కుమార్, పర్యవేక్షకులు ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా భూముల కౌలు హక్కులు- బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ట , మాగాణి భూముల కలిపి 57 ఎకరాల 34 సెంట్లు వేలంపాట నిర్వహించగా అధిక రాబడి ఆలయానికి చేకూరింది. ఈ నేపథ్యంలో మూడు సంవత్సరాల కాల పరిమితికి వేలంపాట పెట్టారు. గతంలో ఒక సంవత్సరం కాలపరిమితికి భూములు వేలంపాట నిర్వహించగా 11 లక్షల 84 వేల రూపాయలు ఆదాయం వచ్చింది. ప్రస్తుతం జరిగిన మూడు సంవత్సరాల కాల పరిమితికి 15 లక్షల 19 వేల రూపాయలు రాబడి లభించింది. రైతులందరూ ఎలాంటి వివాదాలు లేకుండా సామరస్యంగా కార్యక్రమానికి సహకరించారు. భూములు కౌలుకు తీసుకునేందుకు రైతులు పోటాపోటీగా వేలం పాట పాడారు. ఆలయానికి అధిక రాబడి రావడం వల్ల ఆలయ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు శర్మ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పనులు, ప్రయాణాలు మానుకోండి..

- ఆర్‌డిఒ సన్నీ వంశీకృష్ణ సూచనలు

ప్రజాశక్తి-జలదంకి

వర్షాలు తగ్గు ముఖం పట్టేంత వరకూ ప్రజలు బయట పనులు ప్రయాణాలు మానుకోవాలని కావలి ఆర్‌డిఒ సన్నీ వంశీకృష్ణ సూచించారు. ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ఈ సూచనలు తప్పక పాటించాలని ఆయన హెచ్చరించారు. వర్షాల వల్ల వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని ఈ సమయంలో ప్రయాణాలు ప్రాణ సంకటంగా మారాయని తెలిపారు. గురువారం ఆయన నేరెళ్ల వాగు ఉధృతిలో గల్లంతైన మల్లికార్జున ఆచూకీ కోసం మండలంలోని చామదుల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పస్తులు ఉన్న తట్టుకోవచ్చు కానీ ప్రాణాలు పోతే తట్టుకోలేమని కుటుంబాల అనాథలుగా మిగిలిపోతాయన్నారు. వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి ఈ మండలంలో రోజుకు ఒక దుర్ఘటన చోటు చేసుకుంటుందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల పిడుగుపాటుకు అన్నవరం గ్రామంలో పశువుల కాపరి మృతి చెందగా, టెంకంవారిపాలెంలో ఇల్లు కుప్పకూలి పోయిందన్నారు. మళ్లీ కూలి పనులకు వెళుతూ మల్లికార్జున విగత జీవిగా మారడం దురదృష్టకరమన్నారు. వర్షాల కారణంగా కలెక్టర్ పాఠశాలలకు సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టే అంతవరకు పిల్లలను బయటకు పంపకుండా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఆయా తల్లిదండ్రులపై ఉందని గుర్తు చేశారు. ఇలాంటి ప్రమాదకర సంఘటనలు పునారావృతం కాకుండా ప్రజలు అప్రమత్తతో మెలగాలని సూచించారు.

ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని 17 పంచాయతీల్లో 905 మంది హౌసింగ్ లబ్ధిదారుల వివరాలను నవంబర్ 5వ తేదీలోగా ఆవాజ్ యాప్‌లో నమోదు చేయాలని ఎంపిడిఒ బి.శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో హౌసింగ్, సచివాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న హౌసింగ్ లబ్ధిదారుల వివరాలు నమోదుకు వచ్చేనెల 5వ తేదీ చివరి రోజన్నారు. ప్రతి పంచాయతీకి ఒక వ్యక్తిని కేటాయించి వారు లబ్ధిదారుల వివరాలు జియో ట్యాగింగ్‌తో పాటు లబ్ధిదారుల ఎఫ్ ఆర్ సి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇ షరీఫ్, మండల వర్క్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీనివాసులు

నేడు డయల్ యువర్ ఆర్‌టిసి డిఎం

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న కావలి ఆర్‌టిసి డిఎం ఆదినారాయణ

శుక్రవారం ఉదయం 12గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ తెలిపారు. ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు సూచనలు 9959225643 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని, వీలైన అన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. గత డయల్ యువర్ డియం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు అన్నింటిని పరిష్కరించామని ఆయన వివరించారు. కావున తమ డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక బస్సులు

కార్తీక మాసం సందర్భంగా కావలి డిపో నుండి అరుణాచలంకు 26 తేదీ, నవంబర్ 4, 9, 16 తేదీలలో, శ్రీశైలంకు 26వ తేదీ, నవంబర్‌లో 2, 9, 16 తేదీలలో పంచారామాలకు నవంబర్ 2, 9వ తేదీల్లో ప్రత్యేక బస్సులు కావలి డిపో నుండి నడుపుతున్నట్లు డిపో మేనేజర్ డి.ఆదినారాయణ తెలిపారు. కావున శ్రీశైలం, అరుణాచలం, పంచారామాలకు వెళ్ళదలచిన భక్తులు కావలి ఆర్‌టిసి బస్టాండ్ నందు సంప్రదించి రిజర్వేషన్ చేసుకోవాలని, ఆన్లైన్ రిజర్వేషన్ కూడా అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు 7382926413 (విచారణ), 9493913989 (బస్టేషన్ మేనేజర్), 9966009395 (అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్) ఫోన్ నంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ ఆదినారాయణ తెలిపారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట



కోటి సంతకాల సేకరణ చేపడుతున్న వైసిపి నాయకులు

మండలంలోని గుంపర్లపాడు గ్రామపంచాయతీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి నాయకులు గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంతకాల సేకరణ వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి.వెంకట రమేష్ రెడ్డి అధ్యక్షతన చేపట్టారు. కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేధావుల విభాగం అధ్యక్షులు అంబవరపు.కోటిరెడ్డి, గుంపర్లపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ వనిపెంట. రంగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు సిరిగిరి.వెంకటేశ్వర్లు రెడ్డి, జిల్లా పబ్లిసిటీ విభాగం ఉపాధ్యక్షుడు పఠాన్.ఖాదర్ బాషా,జిల్లా మైనారిటీ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్.రియాజ్ అహమద్, మండల బీసీ విభాగం అధ్యక్షులు ముప్పూరి.వెంకట రమణయ్య, పార్టీ నాయకులు సూర శ్రీనివాసులు రెడ్డి, దగుమాటి.వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, మదన్ కుమార్, పాములూరు.సుధీర్, మండలంలోని అన్ని గ్రామాల కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మృతదేహాన్ని వెలికితీసిన రిస్క్యూటీమ్

నేరేడు వాగులో వ్యక్తి గల్లంతు..

ప్రజాశక్తి-జలదంకి

తుఫాను ప్రభావంతో మండలంలోని నేరేడు వాగు పొంగి పొర్లుతుండడంతో బైక్‌పై వాగు దాటుతున్న సమయంలో చామదల గ్రామానికి దంపూరు మల్లికార్జున (45) అనేవ్యక్తి కొట్టుకుపోయిన ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. కావలిలో ఓ పూల దుకాణంలో పని చేస్తున్న మల్లికార్జున గురువారం ఉదయం చామదల నుంచి కావలి వెళ్లే క్రమంలో వాగు దాటుతున్న సమయంలో వరదలో కొట్టుకుపోయాడు. ఈ మేరకు పోలీసులు ఎస్‌డిఆర్‌ఎఫ్ టీమ్‌తో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికితీసి కావలి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య, ఐదేళ్ల పాప ఉన్నారు. ఆర్‌డిఒ సన్నీవంశీకృష్ణ, సిఐ వెంకటనారాయణ, ఎంపిడిఒ బ్రహ్మయ్య, తహాశీల్దారు ప్రమీల, జలదంకి టిడిపి యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి, సెక్రటరీ బుజ్జమ్మ, విఆర్‌ఒ మణికంఠ, పోలీసు సిబ్బంది వాగు దాటనీయకుండా ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఎన్నడూ లేని విధంగా నేరేడు వాగు పొంగుతుందని స్థానికులు తెలియజేస్తున్నారు.

పారిశ్రామికవేత్తల చూపు ఎపి వైపు..

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

పారిశ్రామికవేత్తల చూపు ఆంధ్రరాష్ట్రం వైపు ఉందని, రెండు లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్‌పి మాజీ చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పట్టణంలోని చెంచురామయ్య నగర్‌లోని చెంచలబాబు యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు కాకర్ల సురేష్ కోరిక మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నర్రవాడ వెంగమాంబ దేవస్థానానికి రూ.10కోట్లతో ప్రతిపాదనలు తయారుచేసి మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశాఖకు గూగుల్ హబ్ తీసుకో రావడం భారతదేశంలోనే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని యువ నాయకులు నారా లోకేష్ బాబు కృషితో రాష్ట్రానికి రూ.10లక్షల కోట్లతో పెట్టుబడులు వస్తున్నాయని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషితో నియోజకవర్గం అన్నిరంగాలలో అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, బొత్త నర్సింహులు, నల్లిపోగు రాజా, అంకయ్యచౌదరి, రాజాయాదవ్, అంబటి మస్తాన్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శికి సత్కారం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన గుజ్జుల ఈశ్వరయ్యను, ఆ పార్టీ జిల్లా సమితి సహాయ కార్యదర్శి యామాల మధు, జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, బి.సురేష్ బాబు, పి.శంకర్ కిషోర్‌లు సత్కరించినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ సిపిఐ ఆఫీస్‌లో కార్యదర్శిని కలిసి అభినందనలు తెలియజేసి సత్కరించినట్లు తెలిపారు.

ఉధృతంగా 'బీరాపేరు'

ప్రజాశక్తి-సంగం

సంగం మండలం పెరమన గ్రామం వద్ద గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు బీరా పేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దాంతో పెరమన గ్రామానికి వెళ్లే రహదారిపైకి వాగు నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు స్వల్పంగా అంతరాయం ఏర్పడింది. అతి కష్టం మీద ఆటోలు, బైకులు రాకపోకలు సాగిస్తున్నాయి. వాగు ప్రవహించే ప్రాంతంలో ఎటువంటి ప్రమాదం జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భారీ వర్షాలకు పెరమనలో కొండపై నుండి పెద్ద బండరాయి జారిపడింది. ఆ సమయంలో ఆ ప్రాంతంలో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

సచివాలయ సిబ్బందితో సమీక్ష

ప్రజాశక్తి-అనంతసాగరం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకంపై ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకానికి సంబంధించి నూతన గృహాలు మంజూరు కోసం ప్రతిపాదనలు నవంబర్ 5 వరకు ఈ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సచివాలయ పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు ఈ పథకానికి సంబంధించి అర్హులైన వారిని మొబైల్ యాప్‌లో రిజిస్టర్ చేయాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకానికి అర్హులైన వారు ఈ అవకాశంను వినియోగించుకోవాలన్నారు.

పునరావాస కేంద్రంలో భోజనాలు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం, ఇనమడుగు పంచాయతీ పరిధిలోని అట్ల కాలనీలో గత వారం నుంచి కురుస్తోన్న భారీ వర్షాలకు ఆ ప్రాంతంలో ఉన్న నిరుపేద గిరిజన కుటుంబాలు కూలి పనులు లేక ఇబ్బందులకు గురయ్యారు. ఈ మేరకు స్థానిక విఆర్‌ఒ హరికృష్ణ ఇచ్చిన సమాచారం మేరకు కోవూరు తహశీల్దార్ సుబ్బయ్య జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గిరిజనులను ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వారికి భోజన సదు పాయం ఏర్పాటు చేసేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకున్నారు. దీంతో అట్ల కాలనీ గిరిజనులు తహశీల్దార్ సుబ్బయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

In the Court of the Principal District Judge : Nellore

I.A.No. 602 / 2025

O.S.No. 69 / 2015

Vibhuti Suresh - Petitioner / Plaintiff

Vs

1. **Pikkili Ravindra** (Died) - Respondent / Defendant
2. **Pikkili Anuradha**
3. **Pikkili Nishita** - Respondents / Proposed LRs

Notice

To,

R2. Pikkili Anuradha,
W/o Late **Pikkili Ravindra,**

R3. Pikkili Nishita,
D/o Late **Pikkili Ravindra,**
R2 & R3 are Residing at
Door No.4-17-31, Ramakrishna Nagar,
Nawabpet, Nellore City.

పై నెంబరున పిటిషనరు / వాది O.S.No. 69 / 2015 అను దావాలో ప్రతివాది అయిన పిక్కిలి రవీంద్ర చనిపోయినందున ఆయన వారసులుగా మిమ్మల్ని ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్ (2,3 ప్రతివాదులు) గా చేర్చమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఎల్.ఆర్స్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే29-10-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

తెనాలి శ్రీనివాసులు, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పిటిషనరు / వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.